# 2024 లోకసభ మరియు అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ

అదర్ పోలింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం, తేదీ: 23.04.2024 & 25.04.2024

## పోలింగ్ అధికారులు – భాద్యతలు

అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి (పోలింగ్ అధికారి -1):

ఇతను మార్క్ డు కాపీకి ఇంచార్జ్. ఇతను ఓటరు తెచ్చిన ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లీప్ , ఐడి ప్రూఫ్ ఆధారంగా వచ్చిన ఓటర్ అసలు ఓటరా, కాదా సరి చూడాలి. అతను అసలు ఓటరు (సరైన ఓటరు) అని నిర్ధారించుకున్న తర్వాత అతని సీరియల్ నెంబర్ , పేరు చదవాలి. పోలింగ్ ఏజెంట్ నుంచి ఎటువంటి అభ్యంతరం లేకపోతే మార్క్ డు కాపీలో మార్క్ చేయాలి .

- మేల్ వోటర్ అయితే డయగొనల్ గా క్రాస్ చేయాలి (వోటర్ డీటైల్స్ అన్నీ)
- ఫీమేల్ వోటర్ అయితే డయగొనల్ గా క్రాస్ చేస్తూ సీరియల్ నెంబర్ సర్కిల్ చేయాలి
- ట్రాన్స్జెండర్ వోటర్ అయితే డయగొనల్ గా క్రాస్ cross చేస్తూ sno దగ్గర స్టార్ మార్క్ (★) ఉంచాలి.
- APO ప్రతి 2 గంటల తర్వాత PDMS APP లో డాటా ఎంట్రీ కి కావలసిన సమాచారం PO కి అందించాలి .
- అనుకోకుండా PO గైర్హాజరు అయితే PO విధులు నిర్వర్తించడానికి సిద్ధంగా ఉండాలి .

రెండవ పోలింగ్ అధికారి (అదర్ పోలింగ్ ఆఫీసర్) (OPO -1 ):

- ఇ తను చెరగని సిరా మరియు 17 A రిజిస్టర్ ఇన్చార్జి
- వోటర్ ఎడమ చేతి చూపుడు వేలుపై సిరా రాసి 17 A రిజిస్టర్ లో voter యొక్క Electoral s no తెచ్చిన ఐడి ప్రూఫ్ డీటెయిల్స్ ఎంటర్ చేసి అతనిచే సంతకం/వేలి ముద్ర తీసుకోవాలి.

మూడవ పోలింగ్ అధికారి (OPO -2 ):

- ఇతను అసెంబ్లీ, పార్లమెంటు voter స్లిప్స్ కి ఇంచార్జ్.
- ఇతను అసెంబ్లీకి పింక్ పార్లమెంట్ కి వైట్ వోటర్ స్లీప్ రెడీ చేసి ఓటర్ కి ఇవ్వాలి.
- ఓటర్ స్లీప్ లో 17A రిజిస్టరు, రన్నింగ్ సీరియల్ నెంబరు, electoral సీరియల్ నెంబరు రాసి initial వేసి voter కి అందించాలి.
- ఓటర్ ఎడమ చేతి చూపుడు వ్రేలు పై ఇంక్ ఉందా లేదా గమనించాలి

నాల్గవ పోలింగ్ అధికారి (OPO-3):

- ఇతను పార్లమెంటు ఓటింగ్ కంపార్టుమెంటు దగ్గర ఉన్న కంట్రోల్ యూనిట్ కి ఇన్ చార్జి .
- ఇతను ఓటర్ దగ్గర వైట్ పేపర్ స్లీప్ తీసుకొని CU లో బ్యాలెట్ బటన్ నొక్కడం ద్వారా బ్యాలెట్ యూనిట్ ఆక్టివ్ చేసి ఓటర్ ను ఓటింగ్ కంపార్టుమెంటు లోకి పంపించాలి.

- ఓటర్ ఓట్ వేసినప్పుడు VVPAT విండో లో చూడమని చెప్పాలి .
- తర్వాత అసెంబ్లీ ఓటింగ్ కంపార్టుమెంటు దగ్గరికి వెళ్ళమని గైడ్ చేయాలి .
- ప్రతి 2 గంటలకు ఒకసారి టోటల్ బటన్ నొక్కి PO కి సమాచారం అందించాలి

ఐదవ పోలింగ్ అధికారి (OPO–4):

- ఇతను అసెంబ్లీ ఓటింగ్ కంపార్ట్మెంట్ వద్ద ఉన్న కంట్రోల్ యూనిట్ కి ఇంచార్జ్
- ఇతను ఓటర్ దగ్గర ఉన్న పింక్ ఓటర్ స్లిప్పు తీసుకొని CU లో బ్యాలెట్ నొక్కడం ద్వారా BU ని యాక్టివేట్ చేసి ఓటర్ కంపార్ట్మెంట్ లోకి వెళ్లి ఓటు వేయమని చెప్పాలి.
- BU లో బ్లూ బటన్ నొక్కిన తర్వాత VVPAT విండో ని గమనించమని చెప్పాలి
- ప్రతి రెండు గంటలకు ఒకసారి PO అడిగినప్పుడు టోటల్ బటన్ నొక్కి సమాచారం అందించాలి.

## పై విధులే కాకుండా OPOలు నిర్వహించవలసిన మరికొన్ని విధులు:

- డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నందు పోలింగ్ మెటీరియల్ కౌంటర్ నుంచి తీసుకొనుటకు, వెరిఫై చేయుటకు PO కి సహకరించాలి
- CU,BU, VVPAT, Carrying Cases లు వెహికల్ లోనికి, వెహికల్ నుంచి PS లోనికి తీసుకెళ్లడానికి సహకరించాలి
- Forms, Covers పై Address మరియు ఇతర డీటెయిల్స్ రాయడంలో సహకరించాలి
- ఓటింగ్ కంపార్టుమెంటు ఏర్పాటు, PS బయట పోస్టర్స్ ఏర్పాటు చేయడంలో సహకరించాలి
- మాక్ పోల్ సమయంలో PO లేదా APO కి ఓటింగ్ కంపార్ట్మెంట్ వద్ద సహకరించాలి
- మాక్ పోల్ తర్వాత CU, VVPAT సీల్ వేయునప్పుడు VVPAT స్లిప్పుపై సీలు వేసి బ్లాక్ కవర్ లో ఉంచి సీల్ చేయుటకు సహకరించాలి
- ASD list ఓటర్స్ , test vote వేయునప్పుడు టెండర్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయునప్పుడు సహకరించాలి
- పోల్ ముగిసిన తర్వాత CU , BU , VVPAT లు boxes లో ఉంచి సీల్ చేయునప్పుడు సహకరించాలి
- డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి మరలా తిరిగి రిసెప్షన్ సెంటర్ కి వచ్చేవరకు మరియు పోలింగ్ మెటీరియల్ అంతా సెంటర్లో హ్యాండోవర్ చేయు వరకు అన్ని పనులలో OPOలు PO మరియు APOలకు సహకరించవలెను

ఎన్నికల కోసం అనుసరించాల్సి ఓటింగ్ విధానం :

- ఓటరు పోలింగ్ స్టేషన్లోకి ప్రవేశించినప్పుడు మొదటి పోలింగ్ అధికారి వద్దకు వెళతారు. ఎన్నికల సంఘం సూచించిన విధంగా మొదటి పోలింగ్ అధికారి తన EPIC లేదా ఇతర పత్రాలను ధృవీకరించడం ద్వారా ఓటర్లను గుర్తిస్తారు.
- తర్వాత ఓటరు రెండో పోలింగ్ ఆఫీసర్ వద్దకు వెడతారు. రెండవ పోలింగ్ ఆఫీసరు మొదట ఓటరు వేలి ముద్ర వే యమంటారు. ఓటరు వేలిముద్ర వేసేటట్లయితే, రెండవ పోలింగ్ ఆఫీసర్ తన బల్ల పై ఉన్న ఎడమ చేతి చూపుడు వేలిపై చెరగని సిరాతో గీత గీసి, ఓటరుతో ఓటర్ రిజిస్టర్లో సంతకం పెట్టించుకుంటారు.
- రెండవ పోలింగ్ అధికారి చె రగని సిరా గుర్తును వర్తింపజేసి, రిజిస్టర్లో ఓటరు యొక్క సంతకం లేదా బొటనవేలు ముద్రను తీసుకున్నప్పుడు, రెండవ పోలింగ్ అధికారితో టేబుల్ ను పంచుకునే మూడవ పోలింగ్ అధికారి, ఒకేలాంటి రెండు ఓటర్ స్లిప్పులను సిద్ధం చేస్తారు. ఒకటి తెల్ల కాగితంపై, మరొకటి గులాబిరంగు పేపర్ పై ఓటరు వేలిని పరిశీలించి, చెరగని సిరా గుర్తును సక్రమంగా వేసినట్లు, చెరిపివేయబడకుండా చూసుకున్న తర్వాత రెండింటినీ అందజేస్తారు.
- లోక్ సభ కు ఎన్నికలు : రెండు ఓటరు స్లిప్పులు (ఒకటి లోక్సభ ఎన్నికల కోసం, మరొకటి అసెంబ్లీ ఎన్నికల కోసం) తీసుకున్నాక ఓటరు నాల్గవ పోలింగ్ ఆఫీసర్ వద్దకు వెడతాడు. నాల్గవ పోలింగ్ ఆఫీసర్ లోక్ సభ ఎన్నికల కంట్రోల్ యూనిట్ కి ఇన్చార్జి. ఓటరు అందించిన తెల్ల స్లిప్పులోని అన్ని వివరాలను సరిచూసుకున్నాక, నాల్గవ పోలింగ్ ఆఫీసర్ లోక్ సభ ఎన్నికల బాలెట్ యూనిట్ లోని "బాలెట్' బటన్ నొక్కి ఓటరును ఓటింగ్ బూత్ లోకి పంపుతారు. ఇలా పంపిస్తూ లోక్ సభ ఎన్నికలలో ఓటు వేసిన తర్వాత, గులాబీ రంగు స్లిప్పుతో ఐదవ పోలింగ్ ఆఫీసర్ వద్దకు వెళ్లి అసెంబ్లీ ఎన్నికలకు ఓటు వేయాల్సిందిగా ఓటరుకే చెబుతారు. తర్వాత ఓటరు లోక్ సభ ఎన్నికల ఓటర్ బూత్లోకి ప్రవేశించి తను ఎంచుకున్న అభ్యర్థి పేరుకి ఎదురుగా ఉన్న నీలిరంగు బటన్ నొక్కి తన ఓటు నమోదు చేస్తాడు.
- రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు: ఓటరు లోక్ సభ ఎన్నికలకు ఓటు వేసిన తర్వాత, గులాబీ రంగు స్లిప్పుతో శాసనసభ ఎన్నికల ఇన్చార్జి అయిన 5వ పోలింగ్ ఆఫీసర్ వద్దకి వెళ్లేలా చూడాలి. ఓటరు నుంచి గులాబీ రంగు స్లిప్పు తీసుకుని అందులో వివరాలు సరిచూసుకున్నాక, ఐదవ పోలింగ్ ఆఫీసర్ అసెంబ్లీ ఎన్నికల బాలెట్ యూనిట్ని సచేతనం చేసి బాలెట్ బటన్ నొక్కి ఓటరును ఓటువేయడానికి ఓటింగ్ బూత్లోకి

పంపుతారు.   ఐదవ పోలింగ్ ఆఫీసరు  కూడా  ఓటరు  ఎడమచేతి చూపుడు  వేలిపై చెరగని సిరాతో గీసిన గీత సరిగా  ఉందోలేదో చూస్తారు.

- విధానసభ ఎన్నికలకు ఓటింగ్:  ఓటరు  లోకసభ  ఎన్నికలకు ఓటు వేసిన తర్వాత,  ఓటరు  విధానసభ ఎన్నికల కోసం కంట్రోల్ యూనిట్  ఇన్చార్జ్  ఐదవ పోలింగ్ అధికారి వద్దకు వెళ్లినట్లు నిర్ధారించుకోవాలి. ఓటరు  నుండి పింక్  ఓటర్  తీసుకొని,  ఇప్పుడు ఓటు వేయడం వారి వంతు అని నిర్ధారించుకున్న  తర్వాత, ఐదవ పోలింగ్  అధికారి  అసెంబ్లీ ఎన్నికల  కోసం  కంట్రోల్ యూనిట్లోని 'బ్యాలెట్' బటన్ ను  నొక్కడం ద్వారా యంత్రాన్ని యాక్టివేట్ చేసి, ఓటరుని  లోపలికి  వెళ్లమని  నిర్దేశిస్తారు.   ఓటు వేయడానికి అసెంబ్లీ ఎన్నికల  కోసం  ఓటింగ్ కంపార్ట్మెంట్,  ఐదవ పోలింగ్  అధికారి చె రగని  సిరా గుర్తును కూడా తనిఖీ అది చెక్కుచెదరకుండా  చూస్తారు.

## కంట్రోల్ యూనిట్ సీల్ చేసే విధానం :



## CU, VVPAT & BU:



**Control Unit** **VVPAT** **Ballot Unit**